సంక్షిప్త వార్తలు

• కోటాలో మరో విద్యార్థిని ఆత్మహత్య

కోటా: రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. నీట్ యూజీ విద్యార్థిని బగీషా తివారీ (18) బుధవారం బలవన్మరణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. బగీషా తన తల్లి, సోదరునితో కలిసి రాజస్థాన్‌లోని కోటాలో నివసిస్తున్నది. తానుండే అపార్ట్‌మెంట్ తొమ్మిదో అంతస్తుపై నుంచి ఆమె కిందికి దూకినట్లు తెలుస్తున్నది.

• మా ప్రజాస్వామ్యానికి భారత్ ముప్పు: కెనడా

న్యూఢిల్లీ: తమ ప్రజాస్వామ్యానికి రెండో అతిపెద్ద విదేశీ ముప్పుగా భారతదేశం ఉన్నదని కెనడా ఆరోపించింది. కెనడాలోని ఖలిస్థానీ వేర్పాటువాదులను ఎదుర్కోవడానికి తమ దేశంలో భారత్ జోక్యం పెరుగుతున్నదని ఓ నివేదికలో వెల్లడించింది. ఈ నివేదికలో గతంలో మూడో స్థానంలో ఉన్న భారత్, ఇప్పుడు రెండో స్థానానికి చేరిందని తెలిపింది.

• పంజాబ్‌లో ఖలిస్థానీ నినాదాలు

న్యూఢిల్లీ: ఆపరేషన్ బ్లూ స్టార్ నిర్వహించి 40 ఏండ్లు అయిన సందర్భంగా పంజాబ్‌లో పలుప్రాంతాల్లో రాడికల్ సిక్కు సంస్థల మద్దతుదారులు ఖలిస్థాన్ అనుకూల నినాదాలు చేశారు. ఖలిస్థాన్ జెండాలను ఎగురవేశారు. స్వర్ణదేవాలయ ప్రాంగణంలోని అకల్ తఖ్త్ వద్ద శిరోమణి అకాలీదళ్ (అమృత్‌సర్)కు చెందిన సిమ్రంజిత్‌సింగ్ మాన్ నేతృత్వంలో వివిధ సంస్థల కార్యకర్తలు నినాదాలు చేశారు.

• బడిపై ఇజ్రాయెల్ దాడిలో 33 మంది మృతి

గాజా స్ట్రిప్: సెంట్రల్ గాజాలోని ఓ బడిపై గురువారం ఇజ్రాయెల్ దాడి చేయడంతో 33 మంది మరణించారు. వీరిలో 23 మంది మహిళలు, బాలలు ఉన్నారు. ఈ భవనంలో నిర్వాసిత పాలస్తీనియన్లు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు చెప్తుండగా, హమాస్ ఉగ్రవాదులు ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఇజ్రాయెల్ చెప్తున్నది. పాలస్తీనా శరణార్థుల కోసం ఈ పాఠశాలను ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్నది. హమాస్ ఉగ్రవాదులు గాజా స్ట్రిప్‌లో మళ్లీ ఏకమయ్యారని ఇజ్రాయెల్ తెలిపింది.

• గ్రామంపై పారామిలిటరీ దళాల దాడి, 100 మంది మృతి

కైరో: సూడాన్‌లోని గెజీరా ప్రావిన్స్‌లో పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దళాలు బుధవారం విచక్షణారహితంగా వాడ్ అల్-నౌరా గ్రామంపై దాడి చేసి, విలువైన ఆస్తులను దోచుకున్నాయి. ఈ దాడిలో సుమారు 100 మంది మరణించారు, పదుల సంఖ్యలో సామాన్యులు గాయపడ్డారు. సూడాన్ సైన్యంతో ఓ ఏడాది నుంచి ఈ దళాలు పోరాడుతున్నాయి.

• సూపర్‌సానిక్ క్షిపణిని పరీక్షించిన అమెరికా

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా అత్యంత అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి మినిట్‌మన్-3ని విజయవంతంగా పరీక్షించింది. కాలిఫోర్నియాలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్‌ఫోర్స్ బేస్ నుంచి దీని పరీక్షించింది. ఈ హైపర్‌సానిక్ క్షిపణితో మాస్కోపై కేవలం 30 నిమిషాల్లో దాడిచేయొచ్చని అమెరికా రక్షణ వర్గాలు వెల్లడించాయి. గంటకు 15000 మైళ్ల వేగంతో 4200 మైళ్లు ప్రయాణించి మార్షల్ ఐలాండ్స్‌లోని నిర్దేశిత లక్ష్యాన్ని ఇది ఛేదించినట్టు తెలిపాయి.

ఈఎంఐ రూపంలో లంచం!

- గుజరాత్‌లో లంచగొండి అధికారుల నయా స్కీమ్
- బాధితులపై ఆర్థిక భారం పడకుండా 'ఉదారత'

వాయిదాల్లో ముడుపులు

అహ్మదాబాద్: వస్తువులు కొనుగోలు, రుణాలకేనా ఈఎంఐలు ఉండేది.. లంచానికి ఉండొద్దా! అనుకున్నారేమో గుజరాత్ అధికారులు.. వెంటనే ఈఎంఐ పథకాన్ని ప్రవేశపెట్టి బాధితులపై ఒకేసారి ఆర్థికభారం పడకుండా 'మంచి మనసు' చాటుకొంటున్నారు. ఎస్జీఎస్టీ బోగస్ బిల్లింగ్ కుంభకోణంలో ఓ వ్యక్తి నుంచి రూ.21 లక్షలు డిమాండ్ చేసిన అధికారులు బాధితుడిపై కరుణాకటాక్షాలు ప్రదర్శించారు. అంతసొమ్ము ఒక్కసారిగా చెల్లించడం కష్టమని భావించి దానిని ఈఎంఐలుగా విభజించి ప్రతి నెలా రూ. 2 లక్షల చొప్పున చెల్లించాలని ఆదేశించారు. మిగిలిన రూ. 3 లక్షలను చివరి మూడు నెలల్లో నెలకు రూ. లక్షల చొప్పున చెల్లించాలని చెప్తూ తమ ఉదారతను చాటుకున్నారు.

ఏప్రిల్ 4న సూరత్‌లోని ఓ గ్రామంలో భూ వివాదానికి సంబంధించి డిప్యూటీ సర్పంచ్, తాలూకా పంచాయతీ సభ్యుడు బాధితుడి నుంచి రూ. 85 వేల లంచం డిమాండ్ చేశాడు. అయితే, ఆ తర్వాత అతడి ఆర్థిక పరిస్థితికి కరిగిపోయి ఆ మొత్తాన్ని రూ.35 వేల చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్లుగా విభజించి భారం దించాడు. ఇటీవల ఇద్దరు పోలీసులు రూ. 4 లక్షల లంచంతో పట్టుబడ్డారు. విచారణలో తేలింది ఏంటంటే.. ఆ మొత్తం రూ.10 లక్షల లంచానికి సంబంధించి మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ అని. మరో కేసులో సైబర్ క్రైం పోలీసు రూ. 10 లక్షల లంచాన్ని నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లుగా విభజించాడు. ఇలాంటి లంచం ఇన్‌స్టాల్‌మెంట్ కేసులు ఈ ఏడాది విపరీతంగా పెరిగినట్టు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేసు విషయంలో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా, ప్రభుత్వ పథకం కోసం కార్యాలయాలకు వెళ్లినా సామాన్యుడి నుంచి ముక్కుపిండి మరీ లంచం వసూలు చేస్తున్నారు. చెల్లించుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ఇలాంటి స్కీములు ఆఫర్ చేస్తున్నారని గుజరాత్ ఏసీబీ డైరెక్టర్ శంషేర్‌సింగ్ తెలిపారు. బాధితులు కొందరు కొంతమొత్తాన్ని చెల్లించిన తర్వాత మాత్రమే తమను ఆశ్రయిస్తున్నట్టు తెలిపారు.

దేశవ్యాప్తంగా చర్చ

గుజరాత్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డులోని క్లాస్ 2 అధికారి ఒకరు ఓ కాంట్రాక్టర్ ఇన్వాయిస్‌లు క్లియర్ చేసేందుకు రూ. 1.2 లక్షలు డిమాండ్ చేసి దానిని నెలకు రూ. 30 వేల చొప్పున నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లుగా విభజించాడు. అవినీతి అధికారుల ఇన్‌స్టాల్‌మెంట్ల వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నది.

జననాల రేటు పెంచేందుకు జపాన్‌లో డేటింగ్ యాప్

టోక్యో, జూన్ 6: జపాన్‌లో జనాభా సంక్షోభం ప్రభుత్వాన్ని కలవరపరుస్తున్నది. పెండ్లి చేసుకునేందుకు, పిల్లల్ని కనేందుకు యువత ఆసక్తి కనబరచడం లేదు. దీంతో జననాల రేటు పెంచేందుకు ప్రభుత్వం చర్యలకు దిగింది. ఇప్పటికే ప్రేమికుల కోసం సలహాలు, సాధారణ సమాచారాన్ని అందించేందుకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఉండగా, ఇప్పుడు కొత్తగా టోక్యో సిటీ హాల్ డేటింగ్ యాప్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నది. దీనిని ఈ ఏడాది చివరినాటికి అందుబాటులో తేవాలని యోచిస్తున్నారు. ఫోన్, లేదా వెబ్ ద్వారా ఈ వెబ్‌సైట్‌తో ఈ యాప్‌కు అనుసంధానం కావచ్చు. సింగిల్‌గా ఉన్నవారు తమకు నచ్చిన వారిని కలిసేందుకు ఈ యాప్ దోహదపడుతుంది.

శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.00,6.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00 | మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00 | విజయలక్ష్మి - కొత్తపేట 11.30AM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.30AM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30AM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.15AM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.15PM
సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.50AM | జెపి - చందానగర్ 1.20PM
తిరందాజ్ ఎ/సి - కరీంనగర్ | మహానంద ఎ/సి - లక్సెట్టిపేట్ | శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని | అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా | రామకృష్ణ - నాగర్‌కర్నూల్
బాలాజీ ఎ/సి - జగిత్యాల | శ్రీనివాస ఎ/సి - సోలాపూర్ | నేషనల్ ఎ/సి కల్వకుర్తి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్ | తిరుమల ఎ/సి - ములుగు | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్ | రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర | వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ ఎ/సి - తల్లాడ | మహేశ్వరి - నారాయణపేట్ | మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
శ్రీనివాస ఎ/సి - మక్తల్ | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్ | దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీనివాస ఎ/సి - వనపర్తి | | కనకదుర్గ ఎ/సి - గంగావతి
Screen Max Pictures Release - 9440338826

ఎస్టీ కార్పొరేషన్ స్కామ్..
కర్ణాటక మంత్రి రాజీనామా

- అధికారి సూసైడ్ నోట్‌తో బయటపడ్డ అవినీతి బాగోతం
- ఎస్టీ కార్పొరేషన్‌లో 187 కోట్ల నిధులు మళ్లింపు

న్యూఢిల్లీ: కర్ణాటకలో ఎస్టీ కార్పొరేషన్ స్కామ్ కాంగ్రెస్ సర్కారు మెడకు చుట్టుకున్నది. మంత్రి బీ నాగేంద్ర గురువారం తన పదవికి రాజీనామా చేశారు. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో మనీ లాండరింగ్ జరిగిందన్న విషయం ఆ సంస్థ అకౌంట్స్ అధికారి మే 26న ఆత్మహత్య చేసుకోవడంతో వెలుగులోకి వచ్చింది. సూసైడ్ నోట్‌లో అతడు పేర్కొన్న వివరాల ప్రకారం.. రూ.187 కోట్ల ఎస్టీ కార్పొరేషన్ నిధులు అనధికారిక బ్యాంక్ ఖాతాలకు బదిలీ అయ్యాయి. ఈ కార్పొరేషన్ నాగేంద్ర పర్యవేక్షణలోని శాఖ కిందకు వస్తుంది. ఈ మొత్తంలో రూ.88.62 కోట్లు హైదరాబాద్‌లోని ప్రముఖ ఐటీ కంపెనీల ఖాతాలకు చట్టవిరుద్ధంగా బదిలీ అయ్యాయి. ఈ వ్యవహారంపై యూనియన్ బ్యాంక్ సీబీఐకి ఫిర్యాదు చేయడంతో విచారణ కొనసాగుతున్నది. మరోవైపు కర్ణాటక సర్కారు కూడా ఈ అవినీతి బాగోతంపై సిట్ విచారణ చేస్తున్నది.

బర్డ్ ఫ్లూతో తొలి మరణం

మెక్సికోలో వ్యక్తి మృతి

మెక్సికో సిటీ: మనుషుల్లో ముందెన్నడూ కనిపించని హెచ్5ఎన్2 బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల ఓ మెక్సికో దేశస్థుడు మరణించాడని బుధవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రకటించింది. ఏప్రిల్ 24న అతడు దవాఖానలో అనారోగ్యంతో చనిపోయాడని.. ఆ వ్యక్తికి ఆ వైరస్ ఎలా సోకిందో తెలియదని వెల్లడించలేదు. ఒక పౌల్ట్రీ ద్వారా అది వ్యాపించి ఉండొచ్చని తెలిపింది. మనిషి ద్వారా వ్యాపించడం వల్లే సదరు వ్యక్తి మరణించాడనడానికి ఆధారాలు లేవని మెక్సికో వైద్యశాఖ పేర్కొంది. మనుషుల్లో ఈ వైరస్ వ్యాప్తి జరగకుండా శాస్త్రవేత్తలు అప్రమత్తమయ్యారు. మెక్సికోలో మార్చిలోనే బర్డ్ ఫ్లూ కేసులను గుర్తించారు.

నీట్‌లో అక్రమాలపై ఆందోళన

- ఏకంగా 67 మందికి టాప్ ర్యాంకు
- వీరిలో ఆరుగురిది ఒకే ఎగ్జామ్ సెంటర్
- మళ్లీ పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థుల డిమాండ్

న్యూఢిల్లీ: వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని పలు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. రికార్డు స్థాయిలో ఏకంగా 67 మందికి టాప్ ర్యాంకు వచ్చిందని, వీరిలో ఆరుగురు ఒకే ఎగ్జామ్ సెంటర్‌కు చెందిన వారని వారు ఆరోపిస్తున్నారు. అయితే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ ఆరోపణలను ఖండించింది. ఎన్సీఈఆర్టీ టెక్స్ట్ బుక్స్‌లో చేసిన మార్పులు, ఎగ్జామినేషన్ సెంటర్‌లో పరీక్ష సమయాన్ని కోల్పోయినందుకు గ్రేస్ మార్కులు కేటాయించడం వల్ల విద్యార్థులు స్కోర్ పెరిగిందని పేర్కొన్నది. బుధవారం సాయంత్రం నీట్ ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. మొత్తం 67 మందికి టాప్ ర్యాంకు వచ్చింది. వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌కు చెందిన ఆరుగురు ఉన్నారు.

థియరీ, ప్రాక్టికల్ మార్కుల్లో మతలబు

- రెండింటి మధ్య భారీ వ్యత్యాసం
- ఏఐ టూల్స్ విశ్లేషణలో వెల్లడి
- దీనిపై దృష్టి సారించాలన్న సీబీఎస్ఈ



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో విద్యార్థులకు థియరీ పరీక్షలకు, ప్రాక్టికల్ పరీక్షల్లో వచ్చిన మార్కుల్లో గణనీయమైన తేడా ఉండటం పట్ల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆందోళన వ్యక్తం చేసింది. గత ఏడాది విద్యార్థులు సాధించిన ఫలితాలు కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా విశ్లేషించిన తర్వాత 500కు పైగా స్కూళ్లలో 50 శాతం విద్యార్థుల థియరీ, ప్రాక్టికల్స్ మార్కుల మధ్య ఎక్కువ తేడా ఉండటాన్ని గమనించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం అమలు చేస్తున్న బోధనా విధానాన్ని ఆయా స్కూళ్లు సమీక్షించుకోవాలని సీబీఎస్ఈ అడ్వైజరీ జారీ చేసింది. ప్రాక్టికల్స్‌లో స్కూల్ యాజమాన్యాలు మరింత అప్రమత్తత, శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని తమ పరిశోధన నొక్కి చెప్పిందన్నారు. థియరీ పరీక్షలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ప్రాక్టికల్స్‌పైన అంతే శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని సీబీఎస్ఈ పేర్కొంది.

MUKTA A2	RAMAKRISHNA GLITTERATI, 11:30 a.m., 2:30, 6:00, 9:15 p.m.
ASIAN	MUKTA A2 SENSATION CINEMAS (Fully Renovated) KHAIRATABAD, 6:30, 9:30 p.m.
AMB	AMB CINEMAS GACHHIBOWLI, 10:45 a.m., 1:50, 7:45, 10:25 p.m.
PRASADS	PRASADS MULTIPLEX NTR GARDENS, 11:00 a.m., 1:15, 10:45 p.m.
PVR INOX	CYBERABAD INORBIT MALL - MADHAPUR, 11:00 a.m., 5:35, 10:45 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 11:20 a.m., 4:40, 7:55, 10:40 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 10:55 a.m., 1:30, 7:35, 10:20 p.m. | IRRAM MANZIL, 10:35 a.m., 5:30, 8:00, 11:00 p.m. | MUSARAMBAGH, 10:35 a.m., 2:15, 8:00, 10:45 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 11:00 a.m., 1:45, 7:55 p.m. | GVK ONE - BANJARA HILLS, 11:15 a.m., 8:00, 10:50 p.m. | MP MALL - KACHIGUDA, 11:00 a.m., 7:50, 10:40 p.m. | SATTA NECKLACE MALL - KAVADIGUDA, 11:10 a.m., 8:00, 10:50 p.m. |
Cinépolis	LULU MALL - KUKATPALLY, 2:25, 8:15, 11:10 p.m. | MANTRA MALL - ATTAPUR, 11:00, 1:55, 8:10, 11:05 p.m. | CCPL - MALKAJGIRI, 11:00, 2:00, 5:00, 10:55 p.m. | SUDHA - SHALIBANDA, 11:00, 1:55, 8:00, 10:55 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 11:00, 5:35, 7:50, 10:45 p.m.
MOVIE TIME	GACHHIBOWLI, 10:00 a.m., 3:30, 6:00, 10:45 p.m.
INDRA	VENKATARAMANA COMPLEX KACHIGUDA, 11:15, 9:15 p.m.
TIVOLI	SECUNDERABAD, 2:30, 4:30, 10:30.
MOVIE MAX	AMR MALL - MOULALI, 10:30, 1:30, 4:30, 7:30, 10:30.
	AAA CINEMAS AMEERPET, 11:00 a.m., 4:15, 10:10 p.m.
	METRO THEATRE BAHADURPURA, 11:30 a.m., 2:30, 6:00, 9:15 p.m.

రేపు లోక్ అదాలత్

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : జాతీయ లోక్ అదాలత్ ఆదేశాల మేరకు ఈ నెల 8న తెలంగాణలోని అన్ని స్థాయి కోర్టుల్లో లోక్ అదాలత్‌లు జరుగుతాయి. హైకోర్టు నుంచి సివిల్ కోర్టుల వరకు కక్షిదారులు (వాదప్రతివాదులు) ఉభయుల అంగీకారంతో తమ కేసుల్ని లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చునని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు సంబంధిత కోర్టులో సంప్రదించవచ్చని చెప్పారు.

ఒప్పందం అనంతరం హెక్సాగాన్ ప్రతినిధి శేఖర్, శ్రీనిధి సీఈవో అభిజిత్ రావు తదితరులు

హెక్సాగాన్-శ్రీనిధి మధ్య ఒప్పందం

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ): దేశంలోనే ప్రముఖ ఆర్ అండ్ డీ సంస్థల్లో ఒకటైన హెక్సాగాన్ ఇండియాతో శ్రీనిధి విద్యాసంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆధునాతన పరిశోధనల కోసం విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన ల్యాబొరేటరీని ప్రారంభించారు. తాజా ఒప్పందం ద్వారా పరిశోధనలను ప్రేరేపించేందుకు అవకాశం ఏర్పడుతుందని హెక్సాగాన్ ప్రతినిధి శేఖర్ చెప్పారు. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక లక్షణాలను పెంపొందించేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని శ్రీనిధి టెక్నాలజీ సీఈవో అభిజిత్ రావు పేర్కొన్నారు.

22న భారత్ గౌరవ్ రైలు యాత్ర ప్రారంభం

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి భారత్ గౌరవ్ రైలు యాత్ర ప్రారంభమవుతున్నట్లు రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఆర్‌సీటీసీతో కలిసి 'జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర' టూరిస్ట్ సర్క్యూట్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూర్ వంటి దివ్య తీర్థస్థలాలను సందర్శించేలా తొమ్మిది రోజులు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో ఉన్నాయని తెలిపారు.

చదలవాడ ఇన్‌ఫ్రాటెక్‌పై ఈడీ కేసు

- 167 కోట్ల మోసంపై సోదాలు

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): రుణాలు తీసుకుని బ్యాంకును మోసం చేసిన కేసులో చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. గతంలో సీబీఐ కేసు ఆధారంగా కంపెనీతోపాటు డైరెక్టర్ చదలవాడ రవీంద్రబాబు తదితరులపై మరో కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈ నెల 3న హైదరాబాద్, ఒంగోలులో ఎనిమిది చోట్ల సోదాలు చేపట్టారు. చదలవాడ ప్రాపర్టీ డాక్యుమెంట్లను రికవరీ చేశారు. పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు కోసం రూ.166.93 కోట్లు ఎస్‌బీఐ నుంచి రుణాలు తీసుకుని వాటిని దారి మళ్లించారని, ఉద్యోగులు, డైరెక్టర్లు, ఇతరుల పేరిట భారీగా ఆస్తులు కొనుగోలు చేశారని ఈడీ గుర్తించింది.

శానిటేషన్ వర్కర్ ఆత్మహత్యాయత్నం

భూపాలపల్లి రూరల్, జూన్ 6: విధుల నుంచి తొలగించారని మనస్తాపం చెందిన శానిటేషన్ వర్కర్ మోకిడి సంపత్.. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా దవాఖానలోని డయాగ్నొస్టిక్ సెంటర్ భవనం ఎక్కి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి వివరాల ప్రకారం.. కరోనా నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వంద పడకల దవాఖానలో సెక్యూరిటీగా విధులు నిర్వరిస్తున్నానని, కాంట్రాక్టర్ ఖాజా, దవాఖాన సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ తనపై కక్ష కట్టి శానిటేషన్ పనులు చేస్తేనే డ్యూటీకి రా.. లేకుంటే ఇంటి వద్దనే ఉండాలని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపాడు. సెక్యూరిటీ జాబ్ తొలగించొద్దని కోరాడు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ గురువారం తన అన్న చిరంజీవి ఇంటికి కుటుంబసమేతంగా వెళ్లారు. తల్లి, అన్న కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరితో కలిసి కేట్ కట్ చేశారు. పవన్ రాకతో చిరు ఇంట్లో సందడి వాతావరణం కనిపించింది.

ఏపీలో భయానక వాతావరణం: వైఎస్ జగన్

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): టీడీపీ నేతల దాడులతో ఏపీలో అత్యంత భయానక వాతావరణం నెలకొన్నదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయని గురువారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. అధికార పార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయిందని, గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, విజ్ఞప్తి చేశారు. కాగా, ఏపీ ప్రభుత్వం మారుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎస్ జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లినట్టు సమాచారం.

నటి హేమపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టై ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సినీ నటి హేమను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నుంచి సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు గురువారం వెల్లడించారు. పోలీసుల నివేదికలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్టు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, ఆమెకు క్లీన్ చిట్ వచ్చేంతవరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన 'మా' సభ్యులకు తెలిపారు. డ్రగ్స్ కేసుపై వివరణ ఇవ్వాలని హేమను కోరినప్పటికీ ఆమె నుంచి స్పందన లేకపోవడంతో 'మా' సస్పెన్షన్ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలిసింది.

• ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి పలువురి అభినందన


మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్ కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు దేవీప్రసాదరావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తొలిసారి గురువారం తెలంగాణ భవన్‌కు వచ్చిన నవీన్‌కుమార్‌రెడ్డి.. తనకు సహకరించిన పార్టీ అధిష్టానానికి, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

సినీ ఫక్కీలో నాగర్‌సోల్ రైల్లో దోపిడీ

- జనగామ జిల్లా నష్కల్-పెండ్యాల్ స్టేషన్ల మధ్య ఘటన
- 24 తులాల బంగారం, బ్యాగులు, సెల్‌ఫోన్ల అపహరణ
- కాజీపేట జీఆర్పీలో దంపతుల ఫిర్యాదుతో వెలుగులోకి

కాజీపేట/చిల్పూరు, జూన్ 6: నాగర్‌సోల్ నుంచి నర్సాపూర్ వెళ్తున్న నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలులో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగలు సినీ ఫక్కీలో దోపిడీకి పాల్పడ్డారు. జనగామ జిల్లా నష్కల్-పెండ్యాల్ రైల్వే స్టేషన్ల మధ్య రైలును ఆపి ఐదు బోగీల్లోని ప్రయాణికుల నుంచి సుమారు 24 తులాల బంగారం, బ్యాగులు, సెల్‌ఫోన్లను అపహరించుకుపోయారు. నాగర్‌సోల్ రైలు బుధవారం రాత్రి 11:50 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరింది. నష్కల్-పెండ్యాల్ రైల్వేస్టేషన్ల మధ్య సాంకేతిక పనులు జరుగుతున్న నేపథ్యంలో రైలు 15-20 కిలోమీటర్ల స్పీడ్‌తో మాత్రమే నడుస్తున్నది. దీన్ని ఆసరాగా చేసుకున్న దొంగలు గురువారం తెల్లవారుజామున 1:10 గంటలకు ఎయిర్ వాల్వ్ విప్పగా రైలు నిలిచిపోయింది. దీంతో కొందరు ఎస్ 2, ఎస్ 4, ఎస్ 5, ఎస్ 6, ఎస్ 11 బోగీల్లోకి ప్రవేశించి ప్రయాణికుల బ్యాగులు, సెల్‌ఫోన్లు, మరికొందరు బోగీ కిటికీల వద్ద ఒకరిపై ఒకరు ఎక్కి నిద్రలో ఉన్న వారి మెడల్లోని బంగారం నగలను దొంగిలించారు. వెంటనే మేల్కొన్న ప్రయాణికులు అరవడంతో కొంతమంది బంగారం వస్తువులను వదలిపెట్టి పారిపోయారు. 17 నిమిషాల తర్వాత రైలు కదిలి కాజీపేట రైల్వే జంక్షన్‌కు చేరుకోగానే కొందరు ప్రయాణికులు.. జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు, రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సుమారు 25 తులాల బంగారు ఆభరణాలు దోపిడీకి గురైనట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇంకా ఎంతమంది ప్రయాణికుల నుంచి ఎంతెంత బంగారం పోయిందనేది స్పష్టత రాలేదు. ఈ మేరకు రైల్వే పోలీసులు, క్లూస్ టీం సిబ్బంది ఘటనా స్థలాన్ని సందర్శించారని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు జీఆర్పీ ఎస్సై మోయినుద్దీన్ చెప్పారు. 12 గ్రాముల బంగారం చైన్‌ను అపహరించుకుపోయారని దంపతులు ఫిర్యాదు చేశారని, మిగతా బాధితులు ఎవరైనా ఉంటే వారి ప్రాంతంలోని జీఆర్పీలో ఫిర్యాదు చేస్తే.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాజీపేటకు బదిలీ చేస్తారని వివరించారు.

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.30,3.30,8.30,11.00 | సుధ - శాలిబండ 5.30,11.15 | సికింద్రాబాద్ 2.00,10.20
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.05PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 2.00PM | విజయలక్ష్మి - ఎల్బీనగర్ 4.30,10.30
PVR సెంట్రల్ - పంజాగుట్ట 1.20,7.45PM | మీరజ్ - ఐడీపీఎల్ 2.00,8.00PM | సినీప్లానెట్ - కొంపల్లి 1.40,7.30,10.25
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,4.45,7.40PM | మీరజ్ - చందానగర్ 2.00,8.00PM | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,7.30,10.35PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.10PM | ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.45,1.40,4.40,7.20,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.45,1.50,7.25,10.45PM | లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.10PM | ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.35,7.25,10.30PM
PVR ఎర్రమంజిల్ 1.20,7.25,10.30 | ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.30,7.40,10.40PM | ఏంక్యూబ్ - అత్తాపూర్ 1.30,7.30PM
PVR మూసారాంబాగ్ 2.05,7.45,10.50 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,1.20,7.30,10.30PM | రాధిక - కాప్రా 1.40,10.25PM
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,10.30PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 1.30,4.50,7.30PM | జెపి ఎ/సి - చందానగర్ 1.30,4.30,10.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.45,10.50PM | సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 11.45,7.30,10.40PM | షా - చింతల్ 11.30,6.30PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.05,4.50,10.50PM | అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,7.30,10.40PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45,7.30,10.15PM
PVR ఎస్2 - మల్లాపూర్ 1.10,10.20 | ఎఎంఆర్ - మౌలాలి 11.15,2.15,5.15,8.15,11.15 | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,7.20,10.20PM
లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,7.45 | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00,7.00PM | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,7.15,10.45PM
CCPL - మల్కాజ్‌గిరి 11.00,7.40 | ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.30,4.30,10.30PM | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.00,6.00
డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ 10.45,4.50,7.25PM | సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.30,7.30,10.25PM | సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
మంత్రామాల్ - అత్తాపూర్ 10.45,4.50,7.45PM
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,6.30 | భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.15,9.15
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | గణేష్ - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,6.15PM | ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00